క్లుప్తంగా

జెడ్పీ చైర్‌పర్సన్, సభ్యులకు సన్మానం

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): పదవీకాలం పూర్తి చేసుకుంటున్న సందర్భంగా జెడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డితోపాటు జెడ్పీటీసీ సభ్యులను ఎమ్మెల్యేలు యెన్నంశ్రీనివాస్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి తదితరులు ఘనంగా సన్మానించారు. సీఈఓ రాఘవేంద్రరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలి

స్టేషన్ మహబూబ్‌నగర్: తెలంగాణ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని అల్‌ఫైజ్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు జహంగీర్‌బాబా శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి కార్యాలయానికి మెయిల్ ద్వారా వినతిపత్రం పంపించినట్లు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా వేతనాలు ఇవ్వాలని, ఆర్టీసీ కార్మికులకు పని భారం తగ్గించాలని, ప్రభుత్వ పథకాల్లో కార్మికులకు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అదే విధంగా ఆర్టీసీ కార్మికులకు పీఆర్‌సీ సొమ్మును నగదు రూపంలో చెల్లించాలని, 8 గంటల డ్యూటీ సౌకర్యం కల్పించాలని, పెండింగ్‌లో ఉన్న మిగతా కార్మికులకు కూడా బాండ్ డబ్బులు చెల్లించాలని కోరారు.

బదిలీలు మాన్యువల్‌గా చేపట్టాలి

నవాబుపేట: ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతులు వెబ్‌ఆప్షన్‌లో కాకుండా.. మాన్యువల్‌గా చేపట్టాలని పీఆర్టీయూ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భూపతిసింగ్, రాష్ట్ర కార్యదర్శి ప్రభాకర్ ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం వారు మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో మాట్లాడారు. గతంలో వెబ్‌ఆప్షన్ వల్ల చాలా మంది ఇబ్బందులు పడ్డారని అన్నారు. దాన్ని దృష్టిలో ఉంచుకుని చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు.

రక్తదాతలకు సత్కారం



జడ్చర్ల టౌన్: అంతర్జాతీయ రక్తదాన దినోత్సవం పురస్కరించుకుని.. పలుమార్లు రక్తదానం చేసిన వారిని శుక్రవారం స్థానిక ఉమెన్ డెవలప్‌మెంట్ సొసైటీ సభ్యులు సన్మానించారు. కార్యక్రమంలో సొసైటీ నిర్వాహకురాలు బాలమణి, సంస్కారభారతి సభ్యుడు గోనెల రాధాకృష్ణ, 40సార్లు రక్తదానం చేసిన అమరవాది ప్రభు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికంగా ఆదుకోండి

మహబూబ్‌నగర్ రూరల్: బీసీ కుల గణనతో పాటు ఆర్థికంగా ఆదుకోవాలంటూ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్‌ను శుక్రవారం బీసీ మేధావుల సంఘం నాయకులు కలిసి విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రికి సావిత్రి బాయి పూలే చిత్రపటం అందజేసి శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీసీ మేధావుల సంఘం ప్రధాన కార్యదర్శి ఎస్.ప్రభాకర్, ఉపాధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్, చంద్రకుమార్‌గౌడ్, మాధవి, రాంమ్మోహన్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

'మా సర్వీసులను క్రమబద్ధీకరించాలి'

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లోని ఒకేషనల్ విభాగంలో కాంట్రాక్టు పద్ధతిన లెక్చరర్లుగా పనిచేస్తున్న 175 మంది సర్వీసును క్రమబద్ధీకరించాలంటూ టీజీక్యూసీఓజేఎల్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎ.రవిశంకర్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శుక్రవారం రాత్రి జిల్లా కేంద్రంలో టీపీసీసీ అధికార ప్రతినిధి జి.హర్షవర్ధన్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఆయా కళాశాలల్లో 2016 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా 2,908 మంది పనిచేస్తుండగా మొదటి విడతలో విద్యార్హతలు కలిగిన 184మంది సర్వీసును క్రమబద్ధీకరించారన్నారు. ఇంకా మిగిలిన 175 మందిని కూడా క్రమబద్ధీకరించాలన్నారు.

సామూహిక అక్షరాభ్యాసం



పోలేపల్లిలో సామూహిక అక్షరాభ్యాసంలో పాల్గొన్న ఎంఈఓ మంజులా దేవి



మిడ్జిల్‌లో..



రుద్రారంలో..

జడ్చర్ల టౌన్: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో శుక్రవారం సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. ప్రాథమిక పాఠశాలలో మొదటి తరగతిలో ప్రవేశం పొందిన చిన్నారులతో ప్రధ్యానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అక్షరాభ్యాసం చేయించారు. పోలేపల్లి పాఠశాలలో ఎంఈఓ మంజులాదేవి కార్యక్రమంలో పాల్గొని చిన్నారులతో అక్షరాలు దిద్దించారు.

మిడ్జిల్: మండలంలో శుక్రవారం అన్ని ప్రాథమిక పాఠశాలల్లో సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. ఎంపీటీసీ గౌస్, గెజిటెడ్ హెడ్‌మాస్టర్ సరస్వతి, భాగ్యమ్మ, వసుంధర, అరుణ, సురేందర్‌రెడ్డి, ఉస్మాన్, పర్వతాలు, జహంగీర్, శంకర్, శివ, తదితరులు పాల్గొన్నారు.

నవాబుపేట: రుద్రారం, ఇప్పటూర్, గ్రామాలతో పాటు మండల కేంద్రంలో శుక్రవారం సాముహిక అక్షరభ్యాస కార్యక్రమాలు నిర్వహించారు. రుద్రారంలో పాఠశాల ఆవరణలో ఉన్న సరస్వతీ దేవి విగ్రహానికి చిన్నారులు పూజలు చేసి బడిలో చేరారు. హెచ్ఎం నాగ్యనాయక్, సీఆర్‌పీ జనార్దన్, శాంతబాయి, సింగిల్‌విండో మాజీ చైర్మన్ మధుసూదన్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, రవి, లింగం, వీరేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

విద్యకు అధిక ప్రాధాన్యం



కొమిరెడ్డిపల్లిలో అక్షరాభ్యాసం చేయిస్తున్న ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి

అడ్డాకుల: కాంగ్రెస్ ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తోందని దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి అన్నారు. మూసాపేట మండలం కొమిరెడ్డిపల్లి పాఠశాలలో శుక్రవారం జరిగిన సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతుల కల్పనకు అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమంతో సౌకర్యాలను కల్పిస్తున్నట్లు తెలిపారు. సర్కారు బడిలో నాణ్యమైన విద్య అందుబాటులో ఉన్నందున విద్యార్థుల తల్లిదండ్రులు తప్పకుండా తమ పిల్లలను ప్రభుత్వ బడికే పంపించాలని కోరారు. పాఠశాలలో ఉపాధ్యాయుల కొరతను అధికమించేందుకు సహకరిస్తానని పేర్కొన్నారు. విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, దుస్తులను అందజేశారు. కార్యక్రమంలో ఏఎంసీ దంకుడు శ్రీనివాస్, ఎంపీపీలు నాగార్జున్‌రెడ్డి, కదిరె శేఖర్‌రెడ్డి, ఎంఈఓ రాజేశ్వర్‌రెడ్డి, హెచ్ఎం వనిత, మాజీ ఎంపీపీ బగ్గి కృష్ణయ్య, ఎంపీటీసీ సంతోషి, పార్టీ అధ్యక్షులు శెట్టిశేఖర్, శ్రీహరి, కెసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

ఉపాధి కూలీకి గాయాలు

మహమ్మదాబాద్: ఉపాధి కూలీ కిందపడి గాయాలపాలయిన ఘటన మహమ్మదాబాద్ మండల పరిధిలోని జూలపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే గ్రామానికి చెందిన మన్సూర్‌పల్లి భీమమ్మ ఉపాధి కూలీ పనికి వెళ్లేది. రోజువారిలాగే పనికి వెళ్లింది. మట్టి తీసి ట్రాక్టర్‌లో వేస్తుండగా ప్రమాదవశాత్తు కిందపడింది. దీంతో ఆమె కాలు విరిగింది. స్థానికులు 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. వెంటనే ఆమెను చికిత్స నిమిత్తం మహబూబ్‌నగర్ ఆస్పత్రికి తరలించారు.

రైతుల సంక్షేమమే లక్ష్యం

మిడ్జిల్: దేశంలో రైతుల సంక్షేమమే ప్రధాని మోదీ ధ్యేయమని నాయకులు అన్నారు. అందువల్లే మూడోసారి బాధ్యతలు స్వీకరించిన అనంతరం మొదటి సంతకం వారికి సంబంధించిన ఫైల్‌పైనే చేశారని పేర్కొన్నారు. ఈ మేరకు బీజేపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా అధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో మోదీ చిత్ర పటానికి శుక్రవారం పాలాభిషేకం నిర్వహించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్, నాయకులు సత్యం, తిరుపతి, నరేందర్, శ్రీనివాస్ రెడ్డి, రవిగౌడ్, ఎల్లయ్య, రామ్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

వాసవీమాతకు పూజలు

దేవరకద్ర: మండల కేంద్రంలోని వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో శుక్రవారం ఘనంగా పూజలు నిర్వహించారు. అమ్మవారికి అభిషేకం నిర్వహించి ప్రత్యేక అలంకారంలో భక్తులు పూజలు నిర్వహించి నైవేద్యాలను సమర్పించారు. సాయంత్రం సామూహిక కుంకుమార్చన, దేవీ లలితా సహస్రనామర్చన నిర్వహించారు. అనంతరం అమ్మవారి పల్లకీసేవ ఘనంగా జరిగింది.

ఎంపీ మల్లురవిని కలిసిన నాయకులు



రాజాపూర్: ఎంపీ మల్లురవిని శుక్రవారం కాంగ్రెస్ మండల సీనియర్ నాయకులు నరహరి, శ్యామ్ సుందర్‌రెడ్డి, బుగ్గన్న తదితరులు హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. కాగా నాగర్‌కర్నూల్ ప్రజలు ప్రజానాయకుడికి పట్టం కట్టారని నరహరి పేర్కొన్నారు.

ప్లాస్టిక్ కవర్లు స్వాధీనం



మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: పట్టణంలోని ఎనుగొండ, బండమీదిపల్లి, బోయపల్లిగేట్ ప్రాంతాలలో 43 దుకాణాలను శుక్రవారం మున్సిపల్ అధికారులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా 28 కిలోల నిషేధిత ప్లాస్టిక్ కవర్లను స్వాధీనపరుచుకున్నారు. ఆయా దుకాణదారుల నుంచి రూ.4,500 జరిమానా వసూలు చేశారు. ఈ దాడులలో శానిటరీ ఇన్‌స్పెక్టర్లు రవీందర్‌రెడ్డి, గురులింగం, వజ్రకుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇరువర్గాలపై కేసు నమోదు

రాజాపూర్: మండల పరిధిలోని మోతిఘనాపూర్ శివారులో ఓ భూ వ్యవహారంలో ఇరువర్గాలు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాయి. ఈ మేరకు శుక్రవారం ఇరువర్గాలపై కేసునమోదు చేసినట్లు బాలానగర్ ఎస్ఐ తిరుపాజీ తెలిపారు. ఎస్ఐ కథనం ప్రకారం.. మోతిఘనాపూర్ శివారులో 141 సర్వే నంబర్‌లో గతంలో సీఎస్‌కే సంస్థకు చెందిన వారు భూమి కోనుగోలు చేశారు. అయితే అదే సర్వే నెంబర్‌లో గ్రామానికి చెందిన సనుగముల జంగిరెడ్డికి 21 గుంటల పొలం ఉంది. కాగా అది తమ పట్టా పొలమని.. సీఎస్‌కే సంస్థ వారు గతంలోనే విక్రయించారంటూ సిబ్బందితో కడీలు పాతిస్తున్నారని రైతు జంగిరెడ్డి, కుమారుడు పురుశోత్తంరెడ్డి అడ్డుకున్నారు. తమకు ఇంజెక్షన్ ఆర్డర్‌కూడా ఉందని పేర్కొన్నారు. దీంతో సీఎస్‌కే సిబ్బంది పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో.. జంగిరెడ్డి కూడా ఫిర్యాదు చేశారు.

డీకే అరుణను సన్మానించిన కార్యకర్తలు



పాలమూరు/హన్వాడ: ఇటీవల మహబూబ్‌నగర్ పార్లమెంట్ ఎంపీగా గెలుపొందిన తర్వాత తొలిసారిగా పాలమూరు పట్టణానికి వచ్చిన డీకే అరుణను శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఆమె నివాసంలో ఉమ్మడి జిల్లా నుంచి బీజేపీ నాయకులు, శ్రేణులు, కార్యకర్తలు కలిశారు. ఈ సందర్భంగా డీకే అరుణను అభిమానులు గజమాలలతో పాటు శాలువాలతో సత్కరించారు.

సమస్యలు పరిష్కరించాలి

హన్వాడ: భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కురుమూర్తి, ప్రధానకార్యదర్శి వరద గాలెన్న డిమాండ్ చేశారు. శుక్రవారం బుద్దారంలో కార్మికుల సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. నాయకులు వెంకటయ్య, నర్సింలు, బుడ్డన్న, బాలకిష్టయ్య, కృష్ణయ్య, అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో బోనాలు



రాజాపూర్: బాలానగర్ మండలంలోని గాలిగూడ గ్రామంలో శుక్రవారం సాయంత్రం పోచమ్మ బోనాల పండుగను ప్రజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గత మూడురోజులుగా గ్రామంలో బొడ్రాయి పండుగా ఘనంగా సాగుతోంది. ఈ క్రమంలోనే శుక్రవారం మహిళలు బోనాలను ఊరేగింపుగా తీసుకువెళ్లి అమ్మవారికి సమర్పించి తమ మొక్కులను చెల్లించుకున్నారు.

మొక్కల తరలింపు

దేవరకద్ర: మండల కేంద్రంలోని నర్సరీ నుంచి శుక్రవారం మొక్కలను తరలించారు. పట్టణం చుట్టూ ఉన్న రహదారులకు ఇరువైపులా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. అలాగే ఇంటింటి మొక్కలను అందజేస్తున్నారు. బస్వాయపల్లి, అమ్మాపూర్, బల్సుపల్లి, పెద్ద గోప్లాపూర్, మహబూబ్‌నగర్ వైపు వెళ్లే రహదారుల వెంట మొక్కలను నాటిస్తున్నారు.

ఇసుక నిల్వల వేలం

అడ్డాకుల: మండలంలోని కందూర్ శివారులో ఉన్న క్రషర్ వద్ద ఇటీవల అక్రమంగా నిల్వ చేసిన ఇసుకకు శుక్రవారం రెవెన్యూ అధికారులు వేలం నిర్వహించారు. కందూర్ శివారులోని వాగు నుంచి సుమారు 10 ట్రాక్టర్ల ఇసుకను కొందరు క్రషర్ వద్ద నిల్వ చేయడంతో సమాచారం అందుకున్న రెవెన్యూ అధికారులు దాన్ని సీజ్ చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో అడ్డాకుల రెవెన్యూ కార్యాలయం వద్ద నిర్వహించిన వేలంలో కందూర్‌కి చెందిన మల్లయ్య రూ.24,500లకు ఇసుక తీసుకున్నట్లు తహసీల్దార్ మదన్‌మోహన్ తెలిపారు. ఇదిలా ఉండగా వేలం వద్ద గ్రామానికి చెందిన ఇరువర్గాల నాయకుల మధ్య మాటామాటా పెరిగి తోపులాడుకునే వరకు దారి తీసింది. అధికారులు జోక్యం చేసుకోవడంతో వివాదం ముగిసింది.

రూ. 40.11కోట్ల బడ్జెట్‌కు ఆమోదం



సమావేశంలో పాల్గొన్న చైర్‌పర్సన్, కమిషనర్, వైస్‌చైర్‌పర్సన్ తదితరులు

జడ్చర్ల టౌన్: మున్సిపాలిటీ బడ్జెట్ సమావేశం శుక్రవారం జడ్చర్లలో సాదాసీదాగా ముగిసింది. ఉన్నతాధికారులు, ఎమ్మెల్యే సమావేశానికి హాజరు కాకపోవటంతో తక్కువ సమయంలోనే ముగించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ దోరేపల్లి లక్ష్మి అధ్యక్షతన జరిగిన సమావేశంలో 2024-25 ఏడాదికి సంబంధించి అంచనా రూ.40.11కోట్ల బడ్జెట్‌కు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. అయితే బడ్జెట్ సరిపోదని, పెంచాల్సిన అవసరం ఉందని సభ్యులు సూచనలు చేశారు. మొదట 2023-24 ఏడాదికి సంబంధించి సవరణ బడ్జెట్ రూ.20.43 కోట్లను సభ్యులు ఆమోదించారు. వీటిలో సవరణ అంచనా ఖర్చు రూ.18.12 కోట్లు 2024 ఏడాదికి రూ.2.03 కోట్లను ప్రారంభ నిల్వగా చూయించారు. ఇక 2024 ఏడాది అంచనా ఆదాయం రూ.21.47కోట్లుగా చూయించగా, అంచనా ఖర్చు రూ.21.30 కోట్లుగా చూయించారు. పన్నుల ద్వారా రూ.6.50కోట్లు రాబట్టాలని పేర్కొన్నారు. పన్నేతర ఆదాయం రూ.15కోట్లుగా ఉండగా సిబ్బంది జీతభత్యాలకు రూ.5కోట్లు, పారిశుద్ధ్య నిర్వహణ ఖర్చులు రూ.2.60 కోట్లు, కరెంట్ బిల్లులకు రూ.1.02కోట్లు, హరితహారంకోసం కేటాయించిన బడ్జెట్‌రూ.2.04 కోట్లు ఇతర ఖర్చులకు రూ.5.48 కోట్లు కేటాయించారు. కేంద్ర ప్రభుత్వం నుంచి గ్రాంటు రూపంలో రూ.40.11కోట్లు వస్తుందని అంచనా వేశారు. బడ్జెట్ ద్వారా ప్రతి వార్డులోనూ రూ.2లక్షలతో అభివృద్ధి పనులు చేపట్టాలని చైర్‌పర్సన్ సభ్యులకు తెలియజేశారు. అయితే గత మూడేళ్లుగా కొన్ని వార్డుల్లో రూ.కోట్లల్లో పనులు అయ్యాయని, మరికొన్నింటిల్లో అసలు పనులే కాలేదని పేర్కొన్నారు. పనులు చేపట్టని వార్డులకు అధిక బడ్జెట్ ఇవ్వాలని సభ్యులు కోరారు. మున్సిపాలిటీ పరిధిలో అనుమతిలేని నిర్మాణాలు చాలా జరుగుతున్నాయని వాటిని పట్టించుకోవటం లేదని, అన్నింటిని సర్వే చేసి పన్నులు విధిస్తే ఆదాయం భారీగా పెరుగుతుందని సభ్యులు సభకు వివరించారు. అదే విధంగా చైర్‌పర్సన్, కమిషనర్, సభ్యులతో కలసి మున్సిపాలిటీలో తనిఖీలు నిర్వహించాలని సభ దృష్టికి తీసుకువచ్చారు. మున్సిపల్ కమిషనర్ ఎప్పుడు ఎక్కడకు వెళ్తున్నారో సమాచారం ఇవ్వటం లేదని కొందరు సభ్యులు ఆరోపించగా తనకూ సమాచారం ఇవ్వటం లేదని చైర్‌పర్సన్ తెలిపారు. కాగా తాను సభ్యులు ఆమోదించిన పనులు చేయటం బాధ్యతగా వ్యవహరిస్తానని, ఎక్కడకు వెళ్లేది చెప్పాల్సిన అవసరం లేదని కమిషనర్ రాజయ్య సభకు తెలిపారు. అంచనా బడ్జెట్ మున్సిపాలిటీ అవసరాలకు ఏమాత్రం చాలటం లేదని, ఇతర ప్రాంతాల వాళ్లు వచ్చి ఇక్కడ నివాసం ఉండటం వల్ల స్థానికులు చాలా నష్టపోతున్నారని, ఇతరులు వ్యాపారాలు చేసుకుంటూ పన్నులు చెల్లించకుండా ఉన్నారని వారిపై దృష్టిసారించాలని సభ్యులు తెలిపారు. బడ్జెట్ ఆమోదంపై వచ్చే జనరల్‌బాడీ సమావేశంలో నిర్ణయం తీసుకుంటామన్నారు. వైస్‌చైర్‌పర్సన్ పాలాది సారిక, వార్డుసభ్యులు పాల్గొన్నారు.

శాశ్వత సమస్యల పరిష్కారానికి కృషి

భూత్పూర్: మున్సిపాలిటీలో శాశ్వతంగా ఉన్న సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీలో జరిగిన 2024-25 సంవత్సర ఆర్థిక బడ్జెట్ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. అంతకుముందు మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్ బడ్జెట్‌ను చదివి వినిపించారు. 2024-25 సంవత్సరంలో కాపిటల్ ఆదాయ వ్యయములు రూ.960.00 లక్షలు కాగా, అంచనా ఖర్చు రూ.796.89 లక్షలు, 31 మార్చి, 2025 నాటికి రూ.3.09 లక్షలు మిగులు బడ్జెట్‌గా వివరించారు. మహబూబ్‌నగర్, జడ్చర్ల మున్సిపాలిటీల కంటే భూత్పూర్ మున్సిపాలిటీలోని ట్యాక్స్ అధికంగా ఉందని ప్రజల నుంచి ఆరోపణలు వస్తున్నాయని.. మున్సిపాలిటీ అభివృద్ధి భాగంగా గతంలో చేసిన పనులు అసంపూర్తిగా ఉన్నాయని, మిగులు పనులకు డబ్బులు వస్తాయా లేదా అని పనులు చేయడానికి కాంట్రాక్టర్ ముందుకు రావడం లేదని ఎమ్మెల్యే జి. మధుసుదన్‌రెడ్డి దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో మిగిలిన పనులకు తప్పకుండా నిధులు వస్తాయని, అసంపూర్తిగా ఉన్న పనులను పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. అధిక ట్యాక్స్ విషయంలో మున్సిపల్ శాఖ సీఎం రేవంత్‌రెడ్డి వద్ద ఉందని, త్వరలోనే ఆయన దృష్టికి తెచ్చి మిగులు పనులతో పాటు కూరగాయల మార్కెట్ నిర్మాణం, డబుల్ బెడ్‌రూం ఇళ్ల వద్ద నీటి, విద్యుత్తు సమస్య, ట్యాక్స్ అన్ని సమస్యలు పరిష్కరిస్తామన్నారు. కమిషనర్ సురేందర్‌రెడ్డి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ఉత్సాహంగా ఓపెన్ చెస్ పోటీలు



చెస్ పోటీల్లో గెలుపొందిన వారితో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి తదితరులు

మహబూబ్‌నగర్ క్రీడలు: చే గువేరా జయంతిని పురస్కరించుకొని శుక్రవారం వీ కేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక రైల్వేస్టేషన్ రోడ్డులోని బుద్ధభవన్‌లో ఓపెన్ చెస్ పోటీలు నిర్వహించారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం వరకు జరిగిన ఈ పోటీల్లో దాదాపు 100 మందికిపైగా విద్యార్థులు పాల్గొనగా 15 రౌండ్లు జరిగాయి. అండర్-18 ఏళ్ల పైబడి, అండర్-18 ఏళ్లలోపు విభాగంలో గెలుపొందిన డాక్టర్ వివేక్ వర్ధన్, ఏఎస్.సాత్విక్, భావిక్, నవదీప్, రాజశేఖర్, త్రిషల్‌కు స్థానిక క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి ట్రోఫీలు, మెడల్స్, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లా క్రీడాకారులు జాతీయ స్థాయికి ఎదగాలని కోరారు. చెస్‌లో జాతీయస్థాయిలో సత్తాచాటాలన్నారు. కార్యక్రమంలో వీకేర్ ఫౌండేషన్ అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్, ఉపాధ్యక్షుడు పులిజాల రవికిరణ్, ప్రధాన కార్యదర్శి కిరణ్‌కుమార్, గోపాలకృష్ణ, వసుల రాజు, బుర్ర సురేష్, ప్రసాద్, రామకృష్ణ, సుమన్, విజయ్, దినేష్, యాదయ్య, చందుయాదవ్, సురేష్‌రెడ్డి, వెంకట్రాములు, చెస్‌మాస్టర్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా బీఆర్‌ఎస్



చిన్నచింతకుంట: బీఆర్‌ఎస్ పార్టీ కార్యకర్తలకు ఎప్పటికీ అండగా ఉంటుందని మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. వివరాల్లోకి వెళ్తే.. పర్దిపురంలో బీఆర్‌ఎస్ కార్యకర్త మోహన్‌రెడ్డి కొన్ని రోజుల క్రితం ప్రమాదవశాత్తు మృతి చెందాడు. కాగా అతడి కుటుంబానికి పార్టీ తరపును నుంచి వచ్చే రూ. రెండు లక్షల ప్రమాద బీమ చెక్ మంజూరైంది. ఈమేరకు ఆల గురువారం మోహన్‌రెడ్డి నివాసం వద్దకు వెళ్లి చెక్‌ను బాధిత కుటుంబానికి అందించారు. మండల అధ్యక్షుడు కోట రాము తదితరులు పాల్గొన్నారు.

పరిశుభ్రతను పాటించాలి

దేవరకద్ర: పరిశుభ్రత పాటించాలని శుక్రవారం వైద్య సిబ్బంది ఇంటింటి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించారు. డ్రైడేలో భాగంగా వైద్య సిబ్బంది, ఆశ వర్కర్లు ఇంటింటికి తిరిగి నిల్వ నీటిని పారబోశారు. అలాగే వర్షం నీరు ఎక్కడ నిల్వ ఉండకుండా ప్రజలకు వివరించారు. పాత సామగ్రి కూడా తీసి వేయాలని, ప్రతి శుక్రవారం నీటిని నిల్వ చేసుకునే వస్తువులను ఖాళీగా ఉంచి ఎండకు పెట్టాలని సూచించారు.



కుమారుడిని ప్రభుత్వబడిలో చేర్పించిన పోలీసు దంపతులు

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: సాధారణ ప్రజలు సైతం ప్రైవేటు పాఠశాలల వైపు చూస్తున్న తరుణంలో ప్రభుత్వ ఉద్యోగులు దంపతులు తమ కుమారుడిని ప్రభుత్వ బడిలో చేర్పించి ఆదర్శంగా నిలిచారు. ఈ మేరకు వారి కుమారుడు విద్యార్థి విరాట్‌నందన్‌ను జిల్లా కేంద్రంలోని రామయ్యబౌలీలో 3 తరగతిలో చేర్పించారు. కాగా విద్యార్థి తల్లి కె.రాణి ఎస్పీ కార్యాలయంలో ఎస్ఐగా బాధ్యతలు నిర్వహిస్తుండగా.. తండ్రి తిరుమలేష్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నారు. కాగా వారిని ఎస్సీ సంక్షేమశాఖ అధికారి పాండు, ఏఎంసీ దుంకుడు శ్రీనివాస్, సీఎంసీ బాలుయాదవ్ అభినందించారు.



విద్యార్థికి అడ్మిషన్ ఫాం ఇస్తున్న ఎస్సీ సంక్షేమశాఖ అధికారి పాండు

మంత్రి చేతుల మీదుగా నటరాజ్‌కు అవార్డు



నటరాజ్‌కు అవార్డు అందజేస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్

పాలమూరు: రాష్ట్ర స్థాయిలో అత్యధిక సార్లు రక్తదానం చేసినందుకు ఇండియన్ రెడ్‌క్రాస్ చైర్మన్ నటరాజ్ శుక్రవారం ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా... హైదరాబాద్‌లో రాష్ట్ర రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. నటరాజ్ ఇప్పటి వరకు 157సార్లు రక్తదానంతో పాటు 8సార్లు ప్లాస్మా, 8సార్లు ప్లేట్ లెట్స్ దానం చేశారు. దీంతో పాటు రక్తసేకరణలో కూడా అగ్రస్థానంలో నిలవడంతో ఈ అవార్డును దక్కించుకున్నారు.